## క్లుప్తంగా

### అభివృద్ధికి నిధుల మంజూరు

- పాఠశాల, జీపీ భవనాలకు త్వరలో పనులు ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



ఆలేడ్ పాఠశాల

దుద్యాల్: మండల పరిధిలోని ఆలేడ్ గ్రామంలో పాఠశాల భవనం, గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించుటకు నిధులు మంజూరు అయినట్లు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో గ్రామస్తులు పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో స్పందించిన అధికారులు పాఠశాల నిర్మాణానికి రూ.81లక్షలు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.30లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### అర్హులందరికీ ఇళ్లు మంజూరు



ఇంటి నిర్మాణానికి ముగ్గు వేయిస్తున్న మాజీ సర్పంచ్, ఎంపీటీ యాదయ్య తదితరులు

యాలాల: అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హాజీపూర్ మాజీ సర్పంచ్ ఒంగోని బాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గ్రామంలోని పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గాను ఎంపీటీ యాదయ్యతో కలిసి ముగ్గు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలో ఇళ్లులేని వారికి అడిగిన వెంటనే మంజూరు చేయించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మొదటి విడతలో ఇళ్లు రానీ వారు ఆందోళన చెందొద్దని, రెండో విడతలో మంజూరు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, గ్రామస్తులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### శోభాయమానంగా పాంబండ గిరిప్రదక్షిణ



గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

కుల్కచర్ల: బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర దేవస్థాన క్షేత్రం చుట్టూ గురువారం గిరిప్రదక్షిణ శోభాయమానంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాంబండ క్షేత్రం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు.

### సాయమ్మ వర్ధంతి



మాట్లాడుతున్న జయరాజ్

బొంరాస్‌పేట: కుల నిర్మూలన పోరాట సమితి (కేఎన్‌పీఎస్) మండల అధ్యక్షుడు మ్యాతరి అంజిలప్ప మాతృమూర్తి సాయమ్మ వర్ధంతిని 'యాది సభ' పేరిట నిర్వహించారు. కేఎన్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జయరాజ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, రాష్ట్ర సహకారశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ భీంరాజ్ ముఖ్య అతిథులుగా హాజరై నివాళులర్పించారు. సమాజం ఉపాధ్యక్షుడు ఏర్పుల చంద్రప్ప, సహాయ కార్యదర్శి అలివేలు, నాయకులు మురద్ అలీ, నాయకులు ప్రవీణ్, మండల ఉపాధ్యక్షుడు బలరాం, ప్రధాన కార్యదర్శి అంజి, శ్రీనివాస్, ఇందనూరు అంజి, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులను గౌరవించాలి

షాబాద్: ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని ఆశారాం బాపూజీ ఆశ్రమం ఆధ్యాత్మికవేత్త కటికల శ్రీశైలం, నాగర్‌గూడ శ్రీ చైతన్య పాఠశాల కరెస్పాండెంట్ సిద్దాపూర్ ప్రసాద్ అన్నారు. గురువారం వ్యాస పూర్ణిమ పర్వదినం పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని నాగర్‌గూడ శ్రీ చైతన్య పాఠశాలలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శ్రీశైలం ప్రధాన వక్తగా పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువు విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిపాల్ శ్రీ రాములు, ఇన్‌చార్జి నరేందర్, ఉపాధ్యాయులు సఫియా, మధు, సమంతనాయక్, ప్రవీణ్, ప్రవళిక, అనురాధ, పాండు, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి: ద్యాచారం షిరిడి సాయిబాబా ఆలయంలో భక్తుల రద్దీ



దుద్యాల్: హితోపదేశం చేస్తున్న యోగానంద గురువు

## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

గురుపౌర్ణమిని పురస్కరించుకొని గురువారం ప్రధాన ఆలయాల్లో హోమం నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం పలువురు రాజకీయ నాయకులు గురువులను సన్మానించి మాట్లాడారు. సమాజంలో గురువుల స్థానం ప్రత్యేకమైందన్నారు.



పూడూరు: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యాదగిరిగౌడ్ తదితరులు



నవాబుపేట: ఘన్గాపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, తదితరులు




వికారాబాద్‌లోని సద్దాం జిమ్‌లో గురువును సన్మానిస్తున్న శిక్షకులు

## విద్యార్థులకు మెరుగైన బోధన చేపట్టాలి

**ఎంఈఓ వెంకట్**

దోమ: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన బోధన చేపట్టాలని ఎంఈఓ వెంకట్ సూచించారు. గురువారం దోమ మండల పరిధిలోని పెద్ద తండా, బుద్లాపూర్ పాఠశాలలను ఆయన సందర్శించి తరగతి గదులు, పరిసరాలు, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతీ ఉపాధ్యాయుడు పాఠశాలకు సమయానికే రావాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని అదనపు తరగతులను నిర్వహించాలన్నారు. మెరుగైన బోధనతో మంచి ఫలితాలు తీసుకరావాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ఏ1, ఎఫ్ఏ2, ఎస్ఏ1, ఎస్ఏ3 మార్కుల లిస్టు రికార్డు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు రెండు రోజులు రానీ పక్షంలో ఇంటికి వెళ్లి తల్లితండ్రులతో చర్చించి పాఠశాలకు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలన్నారు.





ఐడీ కార్డులు, టై, బెల్టులను అందిస్తున్న ఎంఈఓ వెంకట్

అనంతరం చెర్లతండా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు భీమయ్య, ఉపాధ్యాయుడు బాల్‌రాజ్ సొంత డబ్బులు వెచ్చించి ఐడీ కార్డులు, టై, బెల్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు లాల్యా నాయక్, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు రఘువీర్, రాకేశ్, సీఆర్‌పీ రెడ్యానాయక్, ఆయా పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

**తహసీల్దార్ సాజిదాబేగం**

ధారూరు: ప్రభుత్వం మంజూరు చేసే వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలని తహసీల్దార్ సాజిదాబేగం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవన్‌లో గురువారం ఇందిరా మహిళ శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వడ్డీలేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ తదితర సంక్షేమ పథకాల గురించి వివరించారు. మహిళా సంఘాల్లోని మహిళలు స్థలాలు చూపిస్తే సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది ఆయా వ్యాపారాల్లో నిలదొక్కుకొని అభివృద్ధి చెందిన మహిళలను ఆమె



మాట్లాడుతున్న తహసీల్దార్ సాజిదాబేగం

అభినందించారు. అనంతరం తహసీల్దార్‌ను మహిళ సంఘాల నాయకులు శాలువా కప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ డీపీఎం కొమరయ్య, ఐకేపీ ఏపీఎం అంజిలయ్య, ఐకేపీ సీసీలు, వీఓఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సర్కారు బడి ప్రగతి అభినందనీయం



విద్యార్థులతో టీవీవీ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్**

బొంరాస్‌పేట: ఎన్కేపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రగతి అభినందనీయమని తెలంగాణ విద్యావంతుల వేదిక (టీవీవీ) రాష్ట్ర కార్యదర్శి కె.రవీందర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ తాజాగా పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా నిర్వహించి ఉచితంగా విద్యార్థులకు ఐడీకార్డులు, బెల్టు, టై, బూట్లు, బ్యాగులు, పాఠశాలకు సీసీ కెమెరాలు, ఫరేడ్ డ్రమ్ములు అందజేసి అందరి మన్ననలు పొందారన్నారు. ఈ సందర్భంగా శ్రీబలభీమ న్యూస్ ఛానెల్, మాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను, హెచ్‌ఎం జ్యోతి పరమేశ్వరి అభినందించారు. పూర్వ హెచ్‌ఎం బాకారం చంద్రశేఖర్‌కు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్‌కు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుద్యాల ఉపాధ్యాయుడు రాములు, మహిళా సంఘాల నాయకులు మహాలక్ష్మి, బసమ్మ, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్ రూరల్: కొడంగల్ పట్టణంలోని కొత్త 11కెవి లైన్ పనుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం11గంటల నుంచి మధ్యాహ్నం 2–30గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ అర్జున్‌కుమార్, ఏఈ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కొడంగల్ పట్టణం, మిషన్ భగీరథ, మున్సిపల్ పరిధిలోని గుండ్లకుంట, పాతకొడంగల్, కొండారెడ్డిపల్లి, మండలంలోని ఉడిమేశ్వరం, అప్పాయిపల్లి, పర్సాపూర్, రావులపల్లి, పెద్దనందిగామ, టేకుల్‌కోడ్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఈ విషయంలో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### ఎమ్మెల్యే పరామర్శ

కడ్తాల్: మండల పరిధి న్యామతాపూర్ గ్రామానికి చెందిన బండ రాంచంద్రి అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.. గురువారం రాంచంద్రి పార్థివదేహానికి నివాళులర్పించి.. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

### రైతులకు అందుబాటులో యూరియా

చేవెళ్ల: మండలంలోని రైతులకు ప్రాథమిక సహకార సంఘంలో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, అవసరం ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన యూరియా కొనుగుళ్ల ప్రారంభించి, రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బస్తా 267 రూపాయలకు అందిస్తున్నట్లు తెలిపారు. అవసరం ఉన్న రైతులు, కౌలు రైతులు తమ ఆధార్‌కార్డు చూపించి యూరియా కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా సొసైటీ ద్వారా యూరియా అందిస్తున్నామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి వెంకటయ్య, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకుపల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మాజీ వార్డు సభ్యులు మల్లేశ్, సొసైటీ పరిధిలోని రైతులు తదితరులు ఉన్నారు.

## వెలకట్టలేనిది గురువు స్థానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బీజేపీ నేతలు

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కరణం ప్రహ్లాదరావు**

కుల్కచర్ల: సమాజంలో వెలకట్టలేనిది గురువు స్థానం మాత్రమేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కరణం ప్రహ్లాదరావు పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల, చౌడాపూర్ మండల కేంద్రాలలో రిటైర్మెంట్ తీసుకున్న ఉపాధ్యాయులు పరందాములు, దాసు, మాంతయ్య, రాంచంద్రయ్య, చౌడాపూర్ దండు వెంకటయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కాటనిపల్లి ఆంజనేయులు, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సౌమ్యారెడ్డి, బీజేపీ కుల్కచర్ల మండల అధ్యక్షుడు జి.వెంకటయ్య, చౌడాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గసభ్యుడు చౌడాపూర్ బందయ్య, మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి హన్మంతు, క్రిష్టారెడ్డి, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి



నూతన గ్రామ కమిటీతో భీంరెడ్డి, ఆంజనేయులు

**డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు**

కుల్కచర్ల: పేదల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి చేస్తుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీ ఉన్నతికి కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలన్నారు. గ్రామగ్రామాన పార్టీ బలోపేతం కోసం నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాంపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సత్యయ్య, యువజన విభాగం అధ్యక్షుడిగా నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, నాయకులు కృష్ణయ్య, లక్ష్మయ్య, తిరుపతి, శేఖర్, కృష్ణయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

**తాండూరు ఏడీఏ రుద్రమూర్తి**

తాండూరు రూరల్: పట్టాదారు పాసు పుస్తకం ఉన్న ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయశాఖ తాండూరు ఏడీఏ రుద్రమూర్తి పేర్కొన్నారు. గురువారం తాండూరు మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఫార్మర్ రిజిస్ట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకున్న రైతులకు వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీలు అందజేస్తారన్నారు. కావున ప్రతీ రైతు సంబంధిత ఏఈవోల వద్దకు వెళ్లి రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు వెంట తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ కార్యాలయం వద్ద ఫార్మర్ రిజిస్ట్రీని పరిశీలిస్తున్న ఏడీఏ రుద్రమూర్తి

## దాతల సాయం మరువలేనిది

**మండల విద్యాధికారి గోపాల్**

పరిగి: దాతల సాయం మరువలేనిదని మండల విద్యాధికారి గోపాల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మిట్టకోడూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామంలోని దాతల సాయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులు ముందుకు వచ్చి తాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల అంటేనే అందరిదని అన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతల సాయం తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జగదీశ్వర్, జహంగీర్, మాణిక్య, ప్రధానోపాధ్యాయుడు ఉస్మాన్‌అలీ తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న గోపాల్ తదితరులు

## అంగన్‌వాడీలో మరమ్మతులు ప్రారంభం

షాద్‌నగర్: పట్టణంలోని 15వ వార్డు కోర్టు పక్కన గల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పలు మరమ్మతులు ప్రారంభించారు. ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిన్నారులు, బాలింతలు, గర్భిణులు కూర్చునేందుకు కూడా వీలులేని విషయం ఉండటాన్ని గుర్తించారు. వెంటనే ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో అంగన్‌వాడీలో బండలు వేయించడంతో పాటు మరమ్మతులు చేపట్టారు. ఈ పనులను పార్టీ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో నాయ కులు విశ్వం, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, బస్వం, రఘుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతులను పరిశీలిస్తున్న నాయకులు

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



కేశంపేట: తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న జేఏసీ నాయకులు

కొందుర్గు: ఇతర గ్రామాల్లో చదువుకునే విద్యార్థులకు పాఠశాలకు వెళ్లి రావడానికి బస్సు సౌకర్యం కల్పించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం కొందుర్గు డిప్యూటీ తహసీల్దార్ రాకేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు రవీందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 26 వేలకుపైన ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 22 లక్షల మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారని, ఇందులో 60 శాతం విద్యార్థులు ఇతర గ్రామాలకు వెళ్లి చదువుకుంటున్నారన్నారు. వారి సౌకర్యార్థం 30 మంది విద్యార్థులకు ఓ బస్సును ఏర్పాటు చేసి, విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, రాములు, సంజీవ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచితంగా ఏర్పాటు చేయాలి

కేశంపేట: సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో తహసీల్దార్ అజాంఅలీకి బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు వినతిపత్రం అందించారు. 20 నుంచి 30 మంది విద్యార్థులకు ఒక్క ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు రమేశ్‌గౌడ్, పాండు ముదిరాజ్, ధర్మసమాజ్ పార్టీ నాయకులు రమేశ్, మహిపాల్, రవి, మల్లేశ్, అంజి, కృష్ణ, విష్ణు, పురుషోత్తం, నరేశ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు



చెన్‌గేస్‌పూర్‌లో గుంతను పరిశీలిస్తున్న ఎంపీడీఓ విశ్వప్రసాద్



కుల్కచర్ల: చౌడాపూర్‌లో గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ వాహిదా ఖాతుం

**ఎంపీడీఓ విశ్వప్రసాద్**

తాండూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని ఎంపీడీఓ విశ్వప్రసాద్ హెచ్చరించారు. గురువారం తాండూరు మండలం చెన్‌గేస్‌పూర్ గ్రామంలో మొక్కలు నాటేందుకు తవ్విన గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్షాలు సమృద్ధిగా కురవడంతో గ్రామాల్లో మొక్కలు నాటుతున్నామన్నారు. మండలంలోని 33 గ్రామాల్లో 1,56,000వేల మొక్కలు నాటేందుకు కృషి చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీల ద్వారా గుంతలను తవ్విస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఫీటున్నర గుంత, రోడ్డుకు ఇరువైపులా నాటే మొక్కలకు రెండు ఫీట్ల గుంతలు తవ్వాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నరోత్తంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటడం బాధ్యత..

కుల్కచర్ల: ప్రతిఒక్కరూ మొక్కలు నాటడాన్ని బాధ్యతగా భావించాలని చౌడాపూర్ తహసీల్దార్ వాహిదా ఖాతుం పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రతీ ఇంటికి ఐదు మొక్కలు కార్యక్రమాన్ని నిర్వహించి మండలవాసులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ప్రతీ ఇంటికి ఐదు మొక్కల చొప్పున నాటి సంరక్షించాలన్నారు. రైతులు పొలాల గట్ల వద్ద, ఖాళీస్థలాల్లో నాటుకునేందుకు ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, స్థానిక నాయకులు బందయ్య, శ్రీనివాస్, సలీం, రాజశేఖర్, రాజు, కృష్ణయ్య, పాండు, సాయి, చెన్నయ్య, అశోక్, బాలు, తదితరులు పాల్గొన్నారు.